

నెలాఖరులోపు వందశాతం రుణాలివ్వాలి

కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి టౌన్ : వార్షిక రుణ ప్రణాళిక మేరకు బ్యాంకర్లు వందశాతం రుణాలను మార్చి ఆఖరిలోపు మంజూరు, గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాస్థాయి బ్యాంకర్లతో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుభాష్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో రుణాల మంజూరు, పిఎంఇజిపి, ఎంఎస్ఎంఇలకు సంబంధించి ఎస్‌బిఐ, కెనరా, ఐఒబి, ఎపిజిబి తదితర బ్యాంకర్లు దృష్టి పెట్టి మంజూరు చేయాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, పథకం సంచాలకులు డిఆర్‌డిఎ జ్యోతి, మెప్మా రాధమ్మ, ఆర్‌బిఐ ప్రతినిధి పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆర్ఎం జి.రాంప్రసాద్, ఇండియన్ బ్యాంక్ డిజిఎం అరుణ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి తీసుకున్న చర్యలేంటి? : ఎంపి



తిరుపతి టౌన్ : బడ్జెట్ అంచనాల నుంచి నిధులు పెరుగుతున్న కారణంగా కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని ఎంపి గురుమూర్తి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రశ్నించారు. సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి సుశ్రీప్రతిమ భూమిక్ సమాధానం ఇస్తూ వికలాంగుల కోసం ఖర్చు చేయడానికి సవరించిన అంచనాల దశలో కేటాయించిన నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా సంబంధిత శాఖాధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వికలాంగులకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు ఎలాంటి ప్రణాళికలూ లేవని తెలియజేశారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పిఎంఇజిపి రుణాలను సకాలంలో గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఇపిసి) సమీక్ష జరిగింది. ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పిఎంఇజిపి) కింద కెవిఐసిలను సమీక్షిస్తూ లక్ష్య సాధనలో పురోగతి మెరుగు పడాలన్నారు. సింగిల్ డెస్క్ విధానంలో జిల్లా ఏర్పడినప్పటి నుంచి 541 పరిశ్రమలకు గాను 514కు అనుమతులు ఇచ్చామని, మరో 16 పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 51 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.5.12 కోట్లు అందించడానికి ఆమోదం తెలిపారు. ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్, డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. తిరుపతి జిల్లా నుండి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు జనవరి2023 నాటికి దాదాపుగా రూ. 14,176 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వివరిస్తూ 35 పరిశ్రమలు తనిఖీ చేపట్టడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి సుహానా సోని, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామ కష్ణ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర, ఉప కార్మిక లేబర్ కమిషనర్ బాలు నాయక్ వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత : మేయర్



తిరుపతి టౌన్ : నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. మంగళవారం మేయర్ అధ్యక్షతన నగరపాలక సమావేశ మందిరంలో కమిషనర్ అనుపమ అంజలి, ఉప మేయర్లు, భూమన అభినయ, ముద్ర నారాయణ, అన్ని విభాగాల అధికారులతో ప్రీ కౌన్సిల్ మీట్ సమావేశం నిర్వహించారు. పలు అభివద్ధి పనుల పురోగతి, ప్రజాభివద్ధికై చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్, ఉప మేయర్లు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని పనులు కౌన్సిల్ ఆమోదం తెలిపేలా చూడాలన్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలన్నారు. నగరంలో ప్రజా రవానాకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ వెంకట్ రెడ్డి, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఆర్. ఓ. లోకేశ్వర వర్మ, కార్యదర్శి రాధిక, మేనేజర్ చిట్టిబాబు, డి.సి.పి.దేవికుమారి, ఏ.సి.పి బాల సుబ్రమణ్యం ఉన్నారు.

ఆర్నెళ్లకు ముందే పెన్షన్ ప్రతిపాదన సిద్ధం చేయాలి

తిరుపతి టౌన్ : ఉద్యోగ విరమణ చేయబోయే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి పెన్షన్ ప్రతిపాదనను ఆరు నెలల ముందుగానే పంపించేలా డిడిఒలు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ సి.చంద్ర మౌళిసింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పెన్షన్, జిపిఎఫ్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ నామినీ, మిస్సింగ్స్ క్రెడిట్స్ తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ అదాలత్ ఉపయోగపడుతుందన్నారు. డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ బనోత్ రాకేష్ నాయక్, సీనియర్ డిఎజి సాయిగాంధీ, టి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రైస్తవులకూ శ్మశానాలు ఏర్పాటు చేయాలి : ఎలమంచిలి



తిరుపతి సిటి : దళితులతో పాటు క్రైస్తవులకూ స్మశానాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడంపై ప్రభుత్వ ముఖ్య సలహాదారులైన సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. 1998 సర్క్యులర్ మెమోని వెంటనే క్యాన్సిల్ చేయాలని, యస్‌సిలతో సమానంగా క్రైస్తవులకు కూడా స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, గౌరవ వేతనం అందని పాస్టర్లకు గౌరవ వేతనం అందేలా చూడాలని, చర్చి కన్స్ట్రక్షన్ స్కీముని సరళీకృతం చేయాలని కోరారు.

గంగ రాక బెంగ

- తిరుపతి నగరంలో నీటి ఎద్దడి
- నాలుగు రోజులకోసారి నీరు
- పది రోజులుగా ఇళ్లల్లో ఇక్కట్లు
- వేసవిలో ముందస్తు జాగ్రత్తలేవి..?

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

'తిరుపతి కార్పొరేషన్‌లో 'గంగ' జాతర వేడుకగా జరపడానికి ముందుచూపు ఉంటుంది కానీ, తెలుగు'గంగ' సక్రమంగా ఇవ్వడానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. నీరనేది నిత్యవసరం.. అలాంటిది రోజు మార్చి రోజు మాత్రమే ఇవ్వగలం అని కార్పొరేషన్ అధికారులు నాలుగైదేళ్ల క్రితం చెప్పారు.. సరే అని తిరుపతివాసులు సర్దుకు పోయారు.. తీరా ఇపుడు నాలుగు రోజులకోసారి ఇస్తున్నారు.. అదేమంటే మోటార్లు పాతవైపోయాయని, వాటి మరమ్మతులు చేయడానికి నెలరోజులు పడుతుందని, వేసవిలో మూడు నాలుగు రోజులకోసారే ఇస్తామని కార్పొరేషన్ అధికారులు చెబుతుండటం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. మందు వేసవిలో మరమ్మతులు చేస్తూ నగర వాసులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. తాజాగా జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ తాగునీటి ఎద్దడిపై ఎటువంటి చర్చా జరపకపోవడం ప్రజా సమస్యలపై వారికున్న చిత్తశుద్ధి అర్థమవుతోంది.

తిరుపతి నగరంలో దాదాపు మూడు లక్షల జనాభా ఉంది. రోజుకు 80వేల మంది యాత్రికులు తిరుమల - తిరుపతికి వచ్చి పోతూ ఉంటారు. తిరుపతికి ప్రధాన నీటి వనరులు తెలుగుగంగ. శ్రీకాళహస్తి కైలాసగిరి రిజర్వాయర్ నుంచి రామాపురం రిజర్వాయర్ ద్వారా దాదాపు 37 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా అవుతోంది. నగరంలో 12 ఫిల్టర్ ట్యాంకులు ఉన్నాయి. వీటిద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతోపాటు అమృత్ పథకంలో నిర్మించి 11 ట్యాంకులు ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్నారు. తెలుగుగంగతో పాటు చంద్రగిరి నియోజకవర్గంలో కల్యాణిడ్యాం ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. రామాపురం రిజర్వాయర్ వద్ద విద్యుత్ సమస్యలు వస్తే తెలుగుగంగ నీళ్లు సరఫరా సమస్య ఏర్పడుతోంది. వేసవిలో ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సమాచారం. యూనివర్సిటీలు, ఆస్పత్రులు, పెద్దపెద్ద అపార్టుమెంట్లలో మీటర్లు పెట్టి నీటి సరఫరా చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి అరగంట, 45 నిమిషాలు మాత్రమే తెలుగుగంగ నీటిని వదులుతున్నారు.

రోజుకు 65 ఎంఎల్‌డిలు డిమాండ్

తిరుపతి వాసులకు రోజుకు 65ఎంఎల్‌డిల నీరు డిమాండ్ ఉండగా నగరపాలక సంస్థ తెలుగు గంగ ద్వారా 44ఎంఎల్‌డిలు, కళ్యాణిడ్యాం ద్వారా 20 ఎంఎల్‌డిలు, 534చేతి బోర్లద్వారా1.47 ఎంఎల్‌డిల నీటి అందిస్తున్నట్లు చెబుతున్నారు. మిత్తం 62ఎంఎల్‌డిలు నీటిని సరఫరా చేస్తున్నారు. 3ఎంఎల్‌డిలు తక్కువగా ఉంది. నీటి సమస్య ఉన్న డివిజన్‌లో రోజుకు 16నీటి ట్యాంకర్ల ద్వారా 75ఎంఎల్‌డిలు ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు. నీటి సమస్య ఉన్న చోట్ల తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. అమృత్ పథకంలో కొన్ని ట్యాంకులు నీటిని నింపడం లేదు. కొన్ని ట్యాంకులు పూర్తికావాల్సి ఉంది.

ప్రగతినగర్‌లో బిందెలతో సిపిఎం ధర్నా

తిరుపతి 45వ డివిజన్ ప్రగతినగర్‌లో తాగునీటి కోసం మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిపిఎం నాయకురాలు ఆర్.లక్ష్మి మాట్లాడుతూ వేసవి ప్రారంభం కాకమునుపే నీటి సమస్య అధిక మయ్యిందన్నారు. వారం రోజుల నుంచి తెలుగుగంగ నీరు సక్రమంగా రావడం లేదన్నారు. నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రగతినగర్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.



మేల్కోని యంత్రాంగం

వేసవిలో నీటి సమస్య వస్తుందని అధికార్లకు తెలిపినా అధికార్లు, కౌన్సిల్ మేల్కొనకపోవడంతో మహిళల అవస్థలు వర్ణనాతీతం. మురికివాడ ప్రాంతాల్లో నీటిసమస్య ఎక్కువగా ఉంది. ఆ ప్రాంతాల్లో కొంతమంది కార్పొరేటర్లు నీటి ట్యాంకర్ల ద్వారా అందించే కార్యక్రమం చేస్తున్నారు. మరికొన్ని మురికి వాడలో మున్సిపల్ నీటి ట్యాంకర్ల ద్వారా వస్తున్నాయి. అదికూడా కనీసం పది బిందెలు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ట్యాంకర్లు ఎక్కువ మధ్యాహ్నం పూట రావడం వల్ల మహిళలు వడదెబ్బకు గురవుతున్నారు. నీటి సమ్యస ఉన్న డివిజన్‌లో చాలామంది ప్రవేట్ నీటి ట్యాంకర్లు తోలుకుంటున్నారు. ప్రవేట్ ట్యాంకకర్ రూ 1000నుంచి 5వేలు తక్కువ లేకుండా తీసుకుంటున్నారు. ముఖ్యంగా అపార్టుమెంట్ వాసులు, వ్యాపార సముదాయం కలిగిన వారు తప్పకుండా కొనుగోలు చేయాల్సి వస్తోంది.


గాలికి వదిలేసిన స్కాడ్కా సెంటర్

తిరుపతి అలిపిరి ఫ్లింటర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కాడ్కా సెంటర్‌ను మున్సిపల్ కార్పొరేషన్ అధికార్లు గాలికి వదిలేశారు. స్కాడ్కా వల్ల ఎక్కడెక్కడ తాగునీటిపైపు లైన్ లీకేజికి గురివుతుందో కమాండ్ కంట్రోల్ ద్వారా పరిశీలించి ఆలీకేజిలను బాగు చేసేవారు. దానికి సంబంధించిన అగ్రిమెంట్‌ను మున్సిపల్ కార్పొరేషన్ అధికార్లు రెన్యువల్ చేసుకోలేదు. నీటిసమస్యకు ఇది కూడా ఒక కారణమని స్థానికులు చెబుతున్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు : మోహన్, ఎస్ఇ

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ టి. మో హన్ తెలిపారు. రామాపురం వద్ద గాలి వానకు విద్యుత్ సరఫరా సమస్య వచ్చి తెలుగుగంగనీటికి అంతరాయం కలిగిందని, దాని వల్లే ఈసమస్య అని పేర్కొన్నారు. విద్యుత్ సమస్య ఏర్పడకుండ ఉండేందుకు ఎస్‌పిడిసిఎల్ అధికార్లతో సంప్రదించినట్లు చెప్పారు.

మహిళా వర్సిటీలో ప్రాంగణ ఎంపికలు



ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళ విశ్వ విద్యాలయంలో ఆరెంజ్ బిజినెస్ సర్వీస్, ముంబై వారు సోమ, మంగళ వారాల్లో సిఎస్సి, ఈసీఈ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. సుదీప్ కుమార్ ముర్థి (హెడ్ ఇండియా మేజర్ సర్వీసెస్ సెంటర్), కష్ణ కబ్రా (హెడ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అండ్ సొల్యూషన్ సెంటర్, ఇంటర్నేషనల్ సప్లై చైన్), రమణన్ మహాలింగం (హెడ్ ఓఐఎన్ఐఎస్) సుదీప్ లూత్రా (హెడ్ హెచ్ఆర్ ఎంఎస్‌సి ఇండియా) విచ్చేసి ఆరెంజ్ కంపెనీ గురించి ప్రీ-ప్లేస్‌మెంట్ టాక్ ఇచ్చారు. ఈ కంపెనీ టెలికమ్యూనికేషన్స్ , డిజిటలైజేషన్, ఆటోమేషన్ లో ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలు రాత పరీక్ష తో మొదలై వ్రాత పరీక్ష లో అర్హత సాధించిన విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ఇందులో అర్హత సాధించిన విద్యా ర్థులకు హెచ్ ఆర్ రౌండ్ని నిర్వహించారు. అన్ని ఇంటర్వ్యూస్ లో ప్రతిభ కనబరచిన ఏడుగురు విద్యార్దినీలకు ఐదులక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించినట్లు ప్లాస్మా మెంట్ ఆఫీసర్ ప్రొఫసర్ ఆర్. ఉష తెలిపారు. విసి ఆచార్య కె.రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీ ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులకు అభినందించారు. రజని, ఆరెంజ్ బిజినెస్ సర్వీసెస్ సంస్థ ముంబై బందాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ మల్లికార్జున రావు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు, ప్లేస్మెంట్ మెంబెర్స్ ప్రొఫసర్.కిషోరి, బీ.మాధవి పాల్గొన్నారు.

సమ్మిళిత అభివృద్ధితోనే రైతులకు మెరుగైన ఆదాయం



ప్రజాశక్తి-క్యాంపస్: వ్యవసాయ రంగంలో సమ్మిళిత అభివద్ధితోనే రైతులకు మెరుగైన ఆదాయం సాధ్యమని రాష్ట్ర ఆర్థిక సంఘం పూర్వపు సభ్యులు ఆచార్య కేఎం నాయుడు అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంఘం 39 వ వార్షికోత్సవ సదస్సును ఎస్వీయూ సెనేట్ హాల్లో ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక శాతం మంది వ్యవసాయ రంగంలోని కూలీలుగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వనరులు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉందన్నారు. ఆర్థికశాస్త్ర విద్యార్థులు, పరిశోధకులు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలపై పరిశోధన చేసి అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందేలా వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలలోని ఉపాధి అవకాశాలను అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆదాయాన్ని పెంపొందించాలన్నారు. విశిష్ట అతిథి ఆచార్య ఎన్వీ నారాయణ మాట్లాడుతూ విలువలతో కూడిన పర్యావరణ కాలుష్యం లేకుండా అభివద్ధి జరగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆర్థిక అభివద్ధి సాధించాలంటే పర్యావరణాన్ని ఏ విధంగా నష్టం కలిగించకుండా వ్యవసాయం, పరిశ్రమల రంగం, సేవా రంగాలలో పురోగతిని సాధించేందుకు వివిధ ప్రణాళికలతతో కషి చేయాలని సూచించారు. ఏపీ ఆర్థిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్ కె. మోహన్ రావు, ఆచార్య కోటేశ్వరరావు, ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి పద్మనాభం, తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు జ్యోతి శివజ్ఞానం, ఆచార్య హరి నారాయణ, సదస్సు కన్వీనర్లు ఆచార్య డి. కష్ణమూర్తి, ఆచార్య ఎమ్. దేవరాజులు, విభాగ ఆచార్యులు సునీత, డాక్టర్ రాధిక, ఆచార్య జి.సవరయ్య, ఆచార్య జి. చంద్రశేఖరరావు, అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్ శివప్రసాద్, డాక్టర్ సుదర్శన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ స్థలంలో అక్రమ కట్టడాన్ని తొలగించాలి : సిపిఎం

తిరుపతి టౌన్ : రాయలచెరువు రోడ్డులోని ఇఎస్ఐ ఆస్పత్రి మెయిన్ ఎంట్రన్స్ గేటు పక్కన ఉన్న ఆస్పత్రి స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని వెంటనే తొలగించాలని సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ డిమాండ్‌చేశారు. భవిష్యత్ అవసరాల కోసం ఆస్పత్రి స్థలాన్ని చుట్టూ కొంత వదిలి కొట్టారని, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఏప్రిల్ బియ్యం పంపిణీ చేయలేం : ఎండియు ఆపరేటర్లు

వెంకటగిరి : జీతం రాని కారణంగా, ఆర్థిక ఇబ్బందుల వలన ఏప్రిల్ నెల ఒకటో తేదీ బియ్యం పంపిణీ చేయలేమని ఎండియు ఆపరేటర్లు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రెండు నెలలుగా జీతభత్యాలు ఇవ్వలేదని వాపోయారు. తమ సొంత డబ్బులతో మార్చి నెల పంపిణీ చేశామని, దయ ఉంచి తమకు జీతాలు ఇచ్చేలా చూడాలని కోరారు.

కోనేట్లో ఈతకు వెళ్లి...

ముగ్గురు విద్యార్థులు దుర్మరణం

దేవదొడ్డి గ్రామంలో విషాదం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి గ్రామం నుంచి గంగమ్మ జాతరకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు కోనేట్లో ఈతకు వెళ్లి మృతిచెందారు. ఈ ఘటనతో దేవదొడ్డి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. విద్యార్థి గౌతమి మృతదేహాన్ని ఎంఇఒ, ఉపాధ్యాయులు సందర్శించి నివాళి అర్పించారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం కోట్రేపల్లిలోని కాలభైరవస్వామి కొండ పక్కన గంగమ్మ జాతర జరుగుతోంది. కదిరప్ప కుటుంబానికి మొక్కు ఉండడంతో బంధుమిత్ర, కుటుంబ సమేతంగా వెళ్లారు. కుటుంబ సభ్యులు పూజలో నిమగ్నమై ఉండగా కదిరప్ప కుమార్తె గౌతమి (13), తమిళనాడుకు చెందిన ఆరట్ల గ్రామం నుండి జాతరకు వచ్చిన సుబ్రమణ్యం కుమార్తె భవ్య (17), వెంకటరమణ కుమార్తె మౌనిక (13)జాతర దగ్గర కనిపించకపోవడంతో కొలను దగ్గర వెతికారు. గౌతమి, మౌనికలు ఎనిమిదో తరగతి చదువుతున్నారు. కోనేట్లో ఈత కొట్టడానికి వెళ్లారని చుట్టుపక్కలవారు కుటుంబ సభ్యులకు తెలపడంతో వెతికి మూడు మృతదేహాలను బయటకు తీశారు. హుటాహుటిన బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ముగ్గురు మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో దేవదొడ్డి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దేవదొడ్డి మోడల్ స్కూల్లో చదువుతున్న గౌతమి మృతితో పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు, విద్యార్థులు విచ్చేసి శోకసంద్రంలో మునిగిపోయారు. మండల విద్యాశాఖ అధికారి సాయిలీల, సిఆర్‌పిలు నివాళి అర్పించారు. భవ్య, మౌనికల మృతదేహాలను తమిళనాడు రాష్ట్రం ఆరట్ల గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు.



కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్స్ 'ట్రస్ట్' ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: అతి తక్కువ సమయంలోనే ట్రస్ట్ ల్యాబ్ డయాగ్నస్టిక్స్ తనకు తానుగా ఒక విశ్వసనీయ టెస్టింగ్ సెంటర్‌గా నిలిచింది. తన అత్యున్నత స్థాయి పరిశోధన, అనుభవం కలిగిన ఫ్యాకల్టీ, కచ్చితమైన నిర్ధా రణలు, వేగంగా పరీక్ష ఫలితాలను అందించడం లాంటి వాటితో ట్రస్ట్ ల్యాబ్ దక్షిణ భారతదేశ నగరాల్లో పటిష్ఠ ఉనికి కలిగి ఉందని ట్రస్ట్ ల్యాబ్ డయాగ్నోస్టిక్స్ (హైదరాబాద్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట సుమన్ చెరుకూరి తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన వారు. పొరుగు జిల్లాలైన కడప, కర్నూల్‌తో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్నారు. వారి కోసం, కార్డియాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ అండ్ ఇంటెన్సివ్ కేర్, యాక్సిడెంట్/ ట్రామాకేర్, జాయింట్ రీప్లేస్మెంట్, మదర్ అండ్ చైల్డ్ కేర్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, స్పైన్/న్యూరో మెడిసిన్ అండ్ సర్జరీ, నెఫ్రాలజీ /యూరాలజీ, ఫిజియోథెరపీ వంటి విభిన్న విభాగా లతో కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్స్ అత్యుత్తమ వైద్య, సాధారణ సంరక్షణను పొందే కేంద్రంగా మారింది. ట్రస్ట్ ల్యాబ్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభించడం జరిగిందన్నారు.

నిబంధన ఎందుకు ఉల్లంఘించారో..?

శ్రీవారికే ఎరుక..!

- రూ.3 కోట్లు జరిమానా జమ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానాని(టీటీటీ)కి కేంద్రం భారీ జరిమానా విధించింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) కింద పొందిన లైసెన్సు గడువు ముగిసినా రెన్యువల్ చేసుకోని కారణంగా కేంద్ర హోం శాఖ రూ.3 కోట్ల జరిమానా విధించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ట్వీట్‌తో విషయం వెలుగులోకి వచ్చింది. లైసెన్స్ రెన్యువల్ చేసుకోని కారణంగా శ్రీవారికి విదేశీ భక్తులు హుండీ కానుకల ద్వారా చెల్లించిన విదేశీ కరెన్సీ 30 కోట్లు టిటిడి ఖాతాలో డిపాజిట్‌కాకుండా ఎస్‌బిఐ వద్ద మూలుగుతోంది. గత ఐదేళ్లుగా టిటిడి ఎందుకు రెన్యువల్ చేసుకోలేదు, ఇపుడు గప్‌చిప్‌గా రూ.3 కోట్లు జరిమానా ఎందుకు చెల్లించిందనేది 'శ్రీవారికే' ఎరుక.

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన హుండీలో వేసే నగదు లేదా ఖరీదైన లోహాలు, ఇతర వస్తువులకు భక్తులు ఎలాంటి లెక్కలూ చెప్పాల్సిన పనిలేదు. తరచూ భారీ మొత్తాల్లో అజ్ఞాత భక్తులు నగదు వేస్తుంటారు. అదే సమయంలో విదేశాల్లో ఎక్కడెక్కడో ఉన్న భక్తులు సైతం తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శనానంతరం హుండీలో కానుకలు సమర్పిస్తుంటారు. వాటిలో ఆయా దేశాల కరెన్సీ కూడా ఉంటుంది. గతంలో ఆ విదేశీ నగదును ఆర్‌బీఐ ద్వారా టీటీడీ మన కరెన్సీలోకి మార్చుకునేది. 2018 తర్వాత అలా మారకానికి ఆర్‌బీఐ అంగీకరించడం లేదు. దానికి తోడు విదేశీ కరెన్సీని ఎస్‌బీఐ టీటీడీ ఖాతాలో డిపాజిట్ చేయడానికీ ఒప్పుకోవడం లేదు. ఫలితంగా 2018 నుంచీ ఇప్పటి వరకూ సుమారు రూ.30 కోట్ల మేరకు విదేశీ కరెన్సీ టీటీడీ ఖాతాలో జమ కాకుండా ఎస్‌బీఐ వద్ద మూలుగుతోంది. లైసెన్స్ లేకపోయినా టిటిడి విదేశీ విరాళాలు సేకరించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ 2019లో రూ.1.14 కోట్లు జరిమానాను కేంద్రం విధించింది. ఎఫ్‌సిఆర్‌ఎ చట్టానికి 2020లో చేసిన సవరణ ప్రకారం విదేశీ విరాళాలపై వచ్చే వడ్డీని ఆయా సంస్థలు వినియోగించుకోకూడదు. కానీ టిటిడి వినియోగించుకోవడంపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. తాజాగా మరో రూ.3.19 కోట్లు జరిమానా విధించింది. దీంతో జరిమానా మొత్తం రూ.4.33 కోట్లకు చేరుకుంది. హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హిందూ ధార్మిక సంస్థ అయిన టీటీడీకి జరిమానా విధించడాన్ని జైరాం రమేష్ తప్పు పట్టారు. దీంతో ఇది రాజకీయ వివాదంగా మారుతోంది. టిటిడి సకాలంలో రెన్యువల్ ఎందుకు చేయలేదు? కేంద్రంతో ఉత్తరప్రత్యుత్తరాలు చేయడం మినహా ఆ వివరాలను మీడియాకు టిటిడి ఎందుకు తెలపలేదన్నది 'శ్రీవారికే' తెలియాలి. ఎఫ్‌సిఆర్‌ఎ చట్టం నియమ నిబంధనలను టిటిడి పాటించకపోవడం, సరైన ఫార్మాట్‌లో ఆదాయ వివరాలను సమర్పించకపోవడమే భారీ జరిమానాకు కారణమని తెలుస్తోంది.



మహిళల ఆర్థికాభివృద్ధికే వైఎస్ఆర్ ఆసరా







ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ: వైసీపీ ప్రభుత్వంలోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల కోసం పలు సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగలో ఏపీఎం ఇందిరా అధ్యక్షతన మహిళలకు వైఎస్ఆర్ ఆసరా సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా సొమ్ము డ్వాక్రాలోని ప్రతి అక్కాచెల్లెమ్మలకు లబ్ధి చేకూరిందని, మండలంలోని 729 పొదుపు సంఘాలకు వారి ఖాతాలో జమచేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. టిడిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రాబోయే 2024 ఎన్నికల్లో అక్కా చెల్లెమ్మల ఆశీస్సులు.. దేవుని ఆశీస్సులు చల్లగా ఉన్నాయన్నారు. 2024లో గెలుపు జగనన్నదేనని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా డ్వాక్రా సంఘాల మహిళలు జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఆరని విద్యానందరెడ్డి, హరనాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి , ఉగ్గుమూడి గురవయ్య, ప్రసాద్ పాల్, బాషా, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం: వరదయ్యపాలెం ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో మంగళవారం చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 852 వెలుగు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ.5.72 కోట్లు పంపిణీ చేశారు. అనంతరం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎల్ఎన్ పల్లిలో ఇటీవల మతి చెందిన బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు దామోదర్‌రెడ్డి, వైసీపీ కన్వీనర్ దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు బొప్పన పద్మావతి, శ్యామల, మాజీ సర్పంచ్ చిన్నా , యూత్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు సిరాజ్ బాషా, కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, డైరెక్టర్ అబ్దుల్ , ప్రధాన కార్యదర్శి లతీఫ్ ఎంపీడీవో సుబ్రమణ్యం, ఏపీఎం తిరుమలరాజు, ఎస్సై నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి : ఓజిలిలో శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా మంగళవారం వైఎస్ఆర్ ఆసరా చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు. ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, తహశీల్దార్ లాజరస్, ఎంపీడీవో రజనీకాంత్, ఏపీఎం నిర్మలమ్మ , సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, కోఆప్షన్ మెంబర్ ఖాదర్‌బాషా, వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ముమ్మిడి సుబ్బారావు, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, ఉచ్చూరు శోభారాణి, గోపాలరెడ్డి, దామోదరరాజు, ఈశ్వర్‌రాజు, రామచంద్రరాజు, ప్రభాకర్ రాజు, బట్ట పథ్వి, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

వాకాడు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ చేతుల మీదుగా వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పొదుపు మహిళలకు అందించారు.ఎంపీడీవో గోపీనాథ్ , కొడవలూరు భక్తవత్సల రెడ్డి, జడ్పీటీసీ రౌతు రామకష్ణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ వల్లంగాటి వెంకట రమణయ్య, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు హరేకృష్ణ నేత్రాలయం ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నాలుగు దశాబ్దాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, భగవంతుడి దర్శనానికి అతి ముఖ్యమైన కళ్ల సంరక్షణ కోసం శ్రీకృష్ణ భక్తులు డాక్టర్ సిద్ధార్థ్ నేతృత్వంలో బుధవారం తిరుపతి నగర పరిధిలోని లక్ష్మీపురం కూడలి వద్ద హరేకృష్ణ నేత్రాలయం ప్రారంభిస్తున్నామని ఇస్కాన్ సేవకుల రూపేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరేకృష్ణ నేత్రాలయంతో కంటి చూపు మందగించిన వారికి తక్కువ ఫీజులతో కంటి శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. భవిష్యత్తులో హరేకృష్ణ నేత్రాలయ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి అక్కడి ప్రజల కంటి సమస్యలకు పరిష్కారం చూపించబడేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని నిర్ణయించామన్నారు. డాక్టర్ సిద్ధార్థ్ మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా కంటికి సంబంధించిన సమస్యలకు శాశ్వత కాంటాక్ట్ లెన్స్ ను రూ.40 నుంచి రూ.70 వేలకు అందిస్తున్నామన్నారు. తిరుపతి నగర ప్రజలు హరేకృష్ణ నేత్రాలయం సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లీలాపారాయన దాస్, కృష్ణ కిషోర్, నవగౌర, ఈశ్వర్ పాల్గొన్నారు.

'మహిళల సమస్యలపై పోరాడుతా'



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి సమస్యలపై పోరాడుతానని మిస్ ఇండియా ఐకానిక్ దివా సీజన్ 3- 2023 విన్నర్ భావన తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తిరుపతి మహిళా యూనివర్సిటీలో ఎంసీఏ ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ విద్యను అభ్యసిస్తున్నానని, ప్రముఖ మోడల్స్ సుప్రజా చౌదరి, కవిత కిషోర్, రేషన్లను చూసి తను కూడా గుర్తింపు తెచ్చుకోవాలన్న ఉద్దేశంతో దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఉన్న కేజేయం ఎంటర్‌టైన్‌మెంట్స్ వారి సహకారంతో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన మిస్ ఇండియా ఐకానిక్ దివా సీజన్ 3-2023 పోటీలలో పాల్గొన్నానన్నారు. దేశవ్యాప్తంగా ఈ పోటీలకు 1000 మంది ఆడిషన్స్ కు హాజరయ్యారని, స్క్రీనింగ్ దాటుకొని టాప్ 20 లలో నిలిచానన్నారు. టాప్ 20 లలో నిర్వహించిన పోటీల్లో మిస్ ఇండియా ఐకానిక్ దివాస్ సీజన్ 3- 2023 టైటిల్ విన్నర్ గా న్యాయ నిర్ణేతలు ప్రకటించడంతో సంతోషం వ్యక్తం చేశారు. చంద్రగిరి ప్రాంతానికి చెందిన తాను తండ్రి గోపికృష్ణ, తల్లి లక్ష్మి అందించిన పూర్తిస్థాయి సహకారంతో ఈ విజయం సాధించానని చెప్పారు. సమాజానికి ఏ విధంగా సహాయం చేయాలి అనే విషయాలను త్వరలో తెలుపుతానన్నారు. కార్యక్రమంలో దరహాస్ పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట వైఎస్ఆర్టీయూసీ ఆధ్వర్యంలో 12వ ఆవిర్భావ దినోత్సవం ఏపీ యూనివర్సిటీస్ వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కె.మురళీరెడ్డి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్టీయూసీ అధ్యక్షుడు ఉపేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి కార్పొరేషన్ కౌన్సిలర్ వెంకటేష్, ఆటో యూనియన్ వైఎస్ఆర్టీయూసీ నాయకులు తిరుమలరెడ్డి, భవన నిర్మాణ కార్మిక నాయకులు రామయ్య, ఆధార్ ఫౌండేషన్ నాయకులు రవి, తిరుమలు, నాయకులు వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, భరత్, ముత్యాలు, ఇతర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. వైఎస్ ఆర్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి సూచనలతో ట్రేడ్ యూనియన్ ను అన్నివర్గాల కార్మికులకు మేలు చేకూరే విధంగా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాలైన విద్యార్థి విభాగం, మహిళా విభాగం, ఆటో, భవన నిర్మాణ యూనియన్ నాయకులు, వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, భరత్ రెడ్డి, సుబ్రమణ్యంశెట్టి, గౌరి, బిల్లా, గిరి, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు.


ప్రతిపక్షాల ఐక్యంతో బీజేపీ పతనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడం, దేశంలోని ప్రధాన ప్రతిపక్షాలన్నీ ఐక్యం కావడంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని పీసీసీ ఎస్సీ విభాగ రాష్ట్ర కో ఛైర్మన్ చిట్టిబాబు ఓ ప్రకటనలో వ్యాఖ్యానించారు. బ్యాంకులను మోసగించి వేల కోట్ల రుణాలు తీసుకుని దేశం వదిలి పారిపోయిన వారికి సహకారం అందిస్తున్న బీజేపీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చే నల్లధనాన్ని వెనక్కి తీసి ప్రజలందరికీ పంచుతానని బూటకపు హామీలు ఇచ్చిందన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా సామాన్యుడి గోడు పట్టని బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండడానికి అనర్హులన్నారు. జోడయాత్రతో దేశంలో రాహుల్ కి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రపూరితంగా బిజెపి నేతలు కేసుల్లో ఇరికించారని, ఇదే బిజెపి పతనానికి పునాది వేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి అపహాస్యం చేసిన వారికి ప్రజలు సరైన గుణపాఠం నేర్పుతారని తెలిపారు.

నేడు వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కోట: కోట ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీఎం రత్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పొదుపు సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు హాజరవుతారని తెలిపారు.

మురుగునీటి కాలువల నిర్మాణం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రామకృష్ణాపురం పంచాయతీలో గొల్లపల్లి గ్రామంలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణానికి మండల నిధుల ద్వారా సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఆర్కే రోజా సహకారంతో పంచాయతీల్లో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే పంచాయతీలో సమస్యలు లేకుండా ఉండేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

5న చలో ఢిల్లీ గోడపత్రికల ఆవిష్కరణ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడానికి ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద గోడ పత్రికలను విడుదల చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు పూర్తయినా కార్మిక సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పురుషోత్తం, రమేష్, కృష్ణమూర్తి, వెంకటేష్, మోసెస్, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మహా సంఘర్షణ ర్యాలీ ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం కేవీబీపురం మండలంలోని రాయపేడు గ్రామంలో రైతులతో చలో ఢిల్లీ గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు, రైతు నాయకులు నాగూరు, దాసరి రఘు, రాజుగుంట వెంకటయ్య, పాలవాకం చిరంజీవి, దాసరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో మహా సంఘర్షణ ర్యాలీలో రైతులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముని శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణవనం మండలం పాలమంగళం వద్ద చలో ఢిల్లీ గోడ పత్రికలను ఆవిష్కరించారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-బాలాయపల్లి: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు వైసీపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నిడిగల్లు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కష్టించి పండించిన ధాన్యానికి మద్దతు ధర లేక అల్లాడుతున్నామని నిడిగల్లు గ్రామానికి చెందిన కౌలురైతు చిల్లకూరు శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ మంత్రితో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు. అలాగే గిరిజన కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల పరిధిలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగపు విద్యార్థులు మరోసారి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. మహారాష్ట్ర రాష్ట్రం పూణేలోని వామ్ని కామ్ (వైకుంట మెహతా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్) నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్ పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులను సొంతం చేసుకున్నారు. స్పర్ధ -2023 పేరుతో ఈనెల 24, 25 తేదీలలో వివిధ బిజినెస్ మేనేజ్మెంట్ ఈవెంట్లలో పాల్గొని అత్యంత ప్రతిష్టాత్మక బిజినెస్ క్విజ్ లో సాయి సుబ్రహ్మణ్యం, యూనస్ అనే విద్యార్థులు స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్నారు. గీతాలాపన విభాగంలో మరో విద్యార్థి మూడో స్థానంలో నిలిచాడు. విద్యార్థులను శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి, అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె.సత్యగోపాల్ మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి, డాక్టర్ ఎన్టీ కష్ణ కిషోర్, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో జాతీయస్థాయి సాంకేతిక పోటీలు



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సెలస్ట్రా'23 జాతీయ స్థాయి సాంకేతిక పోటీలు మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా పలు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి రెండు రోజుల పాటు పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్లు, ఐడియా ఎక్స్ పో, కోడింగ్, బగ్-బ్లస్టర్స్ వంటి పోటీలు నిర్వహించనున్నారు. జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ టాలెంట్ అక్విజిషన్ మేనేజర్ ఎస్. జీవిత విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అసిస్టెంట్ మేనేజర్ రేవతి మాట్లాడుతూ విద్యార్థులందరూ సెలస్ట్రా'23 వివిధ రకాల ఈవెంట్లలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సాహించారు. కార్యక్రమంలో మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, సి.యస్.ఇ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. సరిత, కన్వీనర్ డా॥యన్ పద్మజ, కో-కన్వీనర్ జయశ్రీ, విద్యార్థి కన్వీనర్ లక్ష్మీ లహరి, విద్యార్థి కో-కన్వీనర్ దివ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లలో మార్పులతో ఆరోగ్యం



ప్రజాశక్తి-క్యాంపస్: మన ఆహారపు అలవాట్లు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుందని శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల గైనకాలజీ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సునీత అన్నారు. తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరం, రైతు సదస్సు కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జి.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా గుణాన్ని, సమాజానికి తమవంతు సేవ చేయాలన్న భావనను పెంపొందించేలా పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు సిబ్బంది డాక్టర్ ఆది నటేష్, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ సంధ్య, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని గ్రామస్థులకు రక్తహీనత, క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ రెడ్డికుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు గణేష్ కుమార్, డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్ శ్రీవల్లిదేవి, డాక్టర్ ఉజ్వలరాణి, డాక్టర్ మాజీ ఎంపీటీసీ నాదమునిరెడ్డి పాల్గొన్నారు.

పాముకాటుకు బాలుడి మృతి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: కల్లూరుకు చెందిన బాలుడు షేక్ ఫకద్దీన్ (6) పాము కాటుకు గురై సోమవారం రాత్రి మృతిచెందాడు. స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న ఫకద్దీన్ సోమవారం సాయంత్రం ఇంటి సమీపంలో దుకాణం వద్దకు వెళ్లి వస్తుండగా నాగుపాము కాటు వేసింది. నాయుడుపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.

బొజ్జల కుటుంబంపై పరుష భాష సిగ్గుచేటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బొజ్జల కుటుంబంపై కొందరు వైసీపీ నేతలు పరుష పదజాలాన్ని వాడటం సిగ్గుచేటని టీడీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపినాథ్, ఎస్టీ విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు సుబ్బయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో ఉన్న శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మూల విరాట్టు తొలగించేటపుడు విపక్ష పార్టీలకు సమాచారం లేదని, అక్కడ దొరికిన బంగారు నాణేలు వివరాలు ప్రజలకు తెలియ చేయలేదని, వీటిని రహస్యంగా విక్రయించే అవకాశం ఉందని తమ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఇలా ప్రతిపక్ష నేత అనుమానం వ్యక్తం చేసినపుడు వాస్తవాలు నిరూపించుకోవాల్సిన బాధ్యత ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలిపై ఉందన్నారు. అయితే వారు అలా చేయకుండా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దూషించడం వారి సంస్కార హీనతకు నిదర్శనమన్నారు. ఇకపై ఇలాంటి పరుష పదజాలంతో బొజ్జల కుటుంబ సభ్యులను విమర్శిస్తే క్షమించమని వారు హెచ్చరించారు. ప్రజలే వీరికి తగిన సమయంలో గుణపాఠం చెబుతారని తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు తాత్కాలిక ప్రాతిపదికన అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎంకామ్‌తోపాటు యూజీసీ నెట్, సెట్ విద్యార్హతలు ఉండాలని.. పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రధాన్యత ఉంటుందని.. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ మూడో తేదీ ఇంటర్వ్యూకు హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబరు 9490600323ను సంప్రదించాలని కోరారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి




ప్రజాశక్తి-గూడూరు టౌన్: బీజేపీ ప్రభుత్వంలో విపరీతంగా పెరిగిపోతున్న నిత్యావసర సరకుల ధరలతో సామాన్యులు జీవనం సాగించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గూడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పరిమళ వెంకటేశ్వర్లు కోరారు. గూడూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మోదురు శ్రీనివాసాచారి, పవన్‌కుమార్, రమాదేవి, వెంకట రమణ , సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి దేవస్థానంలో అన్నదానం



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని త్యాగరాజా వీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి విశేషాలంకరణ , ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం శివకుమార్‌రెడ్డి, దేవసేనమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ తుమ్మూరు మునిమోహన్, భక్తులు పాల్గొన్నారు.

వెంకటా చలపతికి సన్మానం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నేపల్లి వెంకటా చలపతిని మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటా చలపతి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని తెలిపారు. శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కాకి చిన్న అంకయ్య, ప్రధాన కార్యదర్శిగా వీకే రాజేష్ రాయల్, సహాయ కార్యదర్శిగా సి. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా పి.దుష్యంత్ బాబు, మహిళా ప్రతినిధిగా దేవి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సమస్యలపై స్పందించాలి

ప్రజాశక్తి-పాకాల: నాయి బ్రాహ్మణుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ సురేంద్ర అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలలో ఖాళీగా ఉన్న వాయిద్యకారుల ఉద్యోగుల నియామకం చేపట్టాలన్నారు. నాయిబ్రాహ్మణ వృత్తిదారులు మెరుగైన జీవన విధానం కోసం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై ముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాయి బ్రాహ్మణుల సమస్యలపై చొరవ తీసుకుని సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్టు కార్మికులను పనిలో పెట్టుకోవాలి



ప్రజాశక్తి-రేణిగుంట: రైల్వే కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర కార్యదర్శి సీవీఎల్ నర్సింహులు సీఆర్ఎస్‌లో తొలగించబడ్డ కార్మికులను మంగళవారం తిరుపతిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లగా పనిచేస్తున్న 35 మంది కార్మికులను తొలగించడం దారుణమన్నారు. 80 మంది కార్మికులు పనిచేస్తుండగా 35 మందిని తొలగించడంతో శుభ్రత లోపించిందని.. వెంటనే కాంట్రాక్టు కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, మునిరాజ, నర్సింహారెడ్డి, మహాలక్ష్మి, శ్యామ్, కుప్పస్వామి, శివానందం, వెంకట రమణ కార్మికులు పాల్గొన్నారు.